www.prajasakti.com
ప్రజాశక్తి
5
ఆదివారం 26 అక్టోబర్ 2025
వైఎస్ఆర్



రంగస్థలం కళాకారుడికి సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా రాజీవ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ రంగస్థల కళాకారుడు వి.ప్రకాశరావు సంస్థ అధ్యక్షులు ఎం.మురళి, సంఘ సభ్యులు కలిసి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సినిమా, టీవీ కళాకారులు రంగస్థలం నుంచే నటించి వెళ్లారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల కళాకారులకు పింఛన్లు, ఇళ్ల స్థలాలు, బస్సు పాసుల సౌకర్యాలను కల్పించేందు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సీనియర్ రంగస్థల కళాకారుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ కడపలో ఉన్న కళాక్షేత్రంలో బాత్రూములు, లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు లేకపోవడం, ఫీజు ఎక్కువగా ఉండడం వల్ల నాటకములు ప్రదర్శించాలంటే చాలా కష్టతరంగా ఉందన్నారు. విషయంలో అధికారులు స్పందించి కళాక్షేత్రానికి మరమ్మతుల చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

కడప గడపలో ఎకో టూరిజం!

రూ.కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు

ఆరు ప్రాంతాల్లో పార్కులు, బోటింగ్, అడ్వెంచర్లు

త్వరలో టూరిజం స్పాట్లు అందుబాటులోకి!

కడప జిల్లాలో పర్యాటకాభివృద్ధి చర్చనీయాంశంగా మారింది. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపికి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు పరస్పరం అభివృద్ధికి అడ్డుపడుతున్న నేపథ్యంలో జిల్లా అటవీ శాఖ పర్యాటకాభివృద్ధిపై దృష్టి సారించింది. జిల్లాలోని విహార కేంద్రాలకు సమీపంలో పచ్చనిచెట్లు, నదీజలాల్లో బోటు విహారాలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరు ప్రాంతాల్లో పర్యాటకుల విహారానికి విడిది కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల సహకారంతో జిల్లాలోని కడప, బద్వేల్, ప్రొద్దుటూరు, గండికోట, ఒంటిమిట్ట, గువ్వలచెరువు ఘాట్లపైన ఎకో టూరిజానికి ఏర్పాట్లు చేస్తోంది. ఫలితంగా దేశంలోని గోవా, ఊటీ, పాపికొండల తరహా అందమైన పర్యాటక ప్రాంతాలను తలపించేలా తీర్చిదిద్దడంలో భాగంగా అంచెలంచెలుగా తీర్చిదిద్దడంపై దృష్టి సారించింది. ఆయా ప్రాంతాల ప్రత్యేకతల ఆధారంగా ఎకో టూరిజాన్ని అభివృద్ధి పరుస్తున్న నేపథ్యంలో కథనం..



ఎకో టూరిజం పార్కు పనులను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పర్యాటకాభివృద్ధికి చిరునామాగా మారనుంది. జిల్లా అటవీశాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల సహకారంతో పర్యాటకాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలతో సిద్ధమైంది. జిల్లాలోని కడప, ఒంటిమిట్ట, ప్రొద్దుటూరు, బద్వేల్, గండికోట, రాయచోటి ఘాట్‌పై పర్యాటకులను ఆకర్షించే రీతిలో పెద్ద ఎత్తున పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. రూ.రెండు కోట్లతో కడప నగరంలో అడ్వెంచర్ ఏర్పాట్లు, రోప్‌ఫోర్స్, థియేటర్, లాన్స్, కార్తీక వనభోజనాలకు అవసరమైన పచ్చని చెట్లతో కూడిన ఏర్పాట్లు, బటర్‌ఫ్లై గార్డెన్, కల్యాణి ప్రాజెక్టు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ప్రొద్దుటూరులోని రాజీవ్‌గాంధీ నేషనల్ పార్కులో రూ.1.20 కోట్లతో వృక్షవనం, రాశీవనం, స్థానిక వృక్షజాతులతో కూడిన ప్లాంటేషన్, పిల్లల ఆటల పార్కులు, లాన్స్, అడ్వెంచర్ గార్డెన్స్ ఏర్పాటు చేస్తోంది. బద్వేల్ సమీపంలోని సెంచూరీ పార్కు సమీపంలో రూ.రెండు కోట్లతో రాశీవనం, నక్షత్ర పార్కు, బయోడైవర్సరీ, 40 రకాల మొక్కలు, ఫైకస్ గార్డెన్, పగోడా నేషనల్ పార్కు, సైన్‌బోర్డులు, స్టోన్‌బెంచ్‌లు, రెస్టారెంట్, ఆర్‌వి ప్లాంటేషన్, బాత్‌రూమ్స్, ఉసిరి వనం, బాంబూ ప్లాంటేషన్ సదుపాయాలను కల్పిస్తోంది. గండికోట పర్యాటక ప్రాజెక్టు సమీపంలోని పొన్నతోట గ్రామ సమీపంలో రూ.రెండు కోట్లతో అడ్వెంచర్ ఆటలు, టెంట్‌లు, పగోడాలు, సైన్‌మ్యా పులు ప్లాంటేషన్, గానుక, ఫైకస్ మొక్కల పెంపకం, పిల్లల ఆటల పరికరాలు, యోగా, రెస్టారెంట్‌లు, ఇతర మొక్కలు, వాకింగ్‌ట్రాక్స్, ఓపెన్‌జిమ్స్ ఏర్పాటు చేస్తోంది. ఒంటిమిట్ట మండలంలో రూ.74 లక్షలతో వనవిహారీ, సోమశిల వెనుకజలాల్లో రిసార్ట్, బయోడైవర్సిటీ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కింద నాలుగు కాటేజ్‌లు, రాత్రి బస సదుపాయాలు కల్పించనుంది. రెస్టారెంట్, పిల్లల ఆటల పరికరాలు, పగోడాలు, రస్తా, ల్యాండ్‌స్కేపింగ్ ఏర్పాటు చేస్తోంది. బోటింగ్ ప్రతిపాదనలు పంపించింది. కడప-రాయచోటి జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ఘాట్‌పైన రూ.40 లక్షల సిఎస్ఆర్ ఫండ్స్, ఎపి బ్రేవరేజెస్ కార్పొరేషన్ సహకారంతో ఎకోరిఫ్రెష్, డ్రికింగ్‌వాటర్, టాయిలెట్స్ వంటి సదుపాయాలను కల్పించనుంది. 2023-24లో రూ.20 లక్షలతో ఎకోటూరిజం అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. నెల నుంచి మూడు నెలల వ్యవధిలో జిల్లాలోని ఆరు ప్రాంతాల్లో ఎకో టూరిజం ప్రారంభానికి నోచుకునే అవకాశాలు ఉన్నాయి.

ఎకో టూరిజం పనులు చేపట్టాం

ఎకో టూరిజాన్ని అభివృద్ధి పరచడంపై దృష్టి సారించాం. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అనువైన ఆరు ప్రదేశాలను ఎంపిక చేశాం. పర్యాటకాభివృద్ధి పనుల్ని వేగవంతం చేశాం. త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడంపై దృష్టి సారించాం.

- వినీత్‌కుమార్, డిఎఫ్ఒ, కడప.

న్యాయం అందేలా పిపిలు కృషి చేయాలి

- ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

ప్రజాశక్తి - కడప అర్బన్

నిందితులకు శిక్షపడేలా, బాధితులకు న్యాయం అందేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృషి చేయాలని ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదై కోర్టుల్లో వివిధ దశల్లో పెండింగ్ ట్రయల్ కేసులు, అక్విటల్ కేసులు సంబంధించిన పలు విషయాలపై, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన ముఖ్యమైన కేసులలో దర్యాప్తు మొదలు నుంచి కోర్టులలో ఆ కేసులు పూర్తి అయ్యేంతవరకు వచ్చే విషయాలపై, సాంకేతిక లోటుపాట్లతో కోర్టులో ఆ కేసులు వీగిపోకుండా నిందితులకు శిక్షలు పడేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కేసులు ఫైలింగ్ చేసే విధానం తదితర విషయాలను చర్చించారు. తీవ్రమైన నేరాల్లో కోర్టు విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కేసు నమోదు నుంచి వ్యవస్థీకృత నేరాల దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ, ప్రాపర్టీ సీజ్, అటాచ్‌మెంట్, కోర్టులో ట్రయల్ జరిగే సమయంలో తలెత్తే సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నివృత్తి చేశారు. పోలీస్ అధికారులు కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లు సత్వరమే అమలుపరిచి, సాక్షులను సరైన బ్రీఫింగ్‌తో కోర్టులో హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోర్టు ట్రయల్ ప్రతి దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో గుడ్ ట్రయల్ మానిటరింగ్ చేస్తూ కేసుల్లో శిక్ష పడే విధంగా పని చేయాలని కోరారు. కోర్టు లైజన్ సిబ్బంది పోలీస్ స్టేషన్, న్యాయస్థానాల మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ నిబద్ధతతో పనిచేయాలని నిర్దేశించారు. కోర్టుకు సంబంధించిన ఎలాంటి రికార్డులు పెండింగ్‌లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు రికార్డులను చెక్ చేసుకోవాలని సూచించారు. ఎప్పుడైతే నేరం చేసిన వారికి శిక్ష పడుతుందో అప్పుడే బాధితులకు సరైన న్యాయం చేకూరుతుందని చెప్పారు. తద్వారా ప్రజలకు పోలీసులపై, న్యాయస్థానంపై నమ్మకం కలుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఐదీరన్‌పీ, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్‌రెడ్డి, జిల్లాకు సంబంధించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కడప

తుపాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రాజెక్టుల జలాశయాలు, నదీ పరివాహ ప్రాంతాలు, చెరువులు, కాలువలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ ,ఆస్తి, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి జిల్లాలోని కుందూ, పెన్నా పరివాహక ప్రాంతాలతో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని ప్రాథమిక అంచనా వేస్తున్నారన్నారు. మొంథా తుపాను ఉండడంతో జిల్లాలో ఎక్కడా పాడి సంరక్షణకు, పశునష్టం జరగకుండాపశుసంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే వెంటనే పునరుద్ధరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు. ముందస్తు జాగ్రత్తగా తాత్కాలిక షెల్టర్లను సిద్ధం చేసుకో వాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పిహెచ్‌సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒ కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

27, 28న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు

మొంథా తుపాన్ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఈనెల 27, 28న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవులుగా ప్రకటించామని, ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు : జడ్జి

ప్రజాశక్తి - కడప : మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నిర్ణీత వేగ పరిమితిని మించకూడదని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శనివారం అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సాధారణంగా వేగ పరిమితులు పాటించకపోవడం, పరధ్యానంతో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్లు లేదా సీట్ బెల్టులు ధరించకపోవడం వంటి కారణాల వల్ల చోటు చేసుకుంటాయని చెప్పారు. వీటిని నివారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించడం, వేగాన్ని అదుపులో ఉంచుకోవడం, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్‌ల వంటి వాటిపై దృష్టి పెట్టకుండా ఉండటం, భద్రతా పరికరాలను తప్పనిసరిగా వాడటం వంటి చర్యలు తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సుధాకర్ రెడ్డి, చింత కొమ్మదిన్నె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాల మద్దిలేటి విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు : రాజుపాలెం మండలం వెల్లాల సమీపంలో శనివారం వృద్ధ దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గొంగటి రామ సుబ్బారెడ్డి(70), నాగ మునెమ్మ (65) శనివారం వెల్లాల సమీపంలో ఉన్న కుందూ నదిలో దూకారు. గమనించిన స్థానికులు నదిలో కొట్టుకుపోతున్న భర్తను రక్షించి ఒడ్డుకు చేర్చారు. నాగమునమ్మ గల్లంతయ్యారు. ఆమె కోసం గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు గాలిస్తున్నారు. తహశీల్దార్ రమణారెడ్డి, ఎస్ఐ వెంకట రమణ, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రమైనా ఆమె ఆచూకీ తెలియలేదు. దంపతులు ఇరువురు పెద్దముడియం మండలం పరిధిలోని ఉప్పులూరు గ్రామానికి చెందినవారుగా సమాచారం. ఆత్మహత్యాయత్నానికి కుటుంబ కలహాలు కారణంగా తెలుస్తోంది.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి గోపవరం : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బద్వేల్ ఎంపిడిఒ డి. మల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం ఆమె తిరువెంగళాపురం గ్రామ పంచాయతీలో పర్యటించారు. పంచాయతీలోని పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, సచివాలయ సిబ్బందితో చర్చించారు. అనంతరం గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపి కేంద్రాన్ని సందర్శించారు. వ్యర్థాలను సమయానికి తరలించాలని పంచాయతీ కార్యదర్శికి, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌కు సూచించారు. గ్రామంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను తనిఖీ చేసి, పనుల నాణ్యతను పరిశీలించి కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు సూచనలు తెలియజేశారు.

లక్కీడ్రా మా ప్రత్యేకత

శ్రీఅమోఘ హోండా షోరూం యజమాని రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి-కాశినాయన



విజేతలకు బహుమతి అందజేస్తున్న రవీంద్రారెడ్డి

తమ కస్టమర్లను సంతృప్తిపరిచే విధంగా లక్కీ డ్రా ప్రత్యేకతంగా నిర్వహి స్తున్నామని శ్రీ అమోఘ హోండా షోరూం యజమాని రవీంద్రారెడ్డి అన్నారు. శనివారం పోరుమామిళ్లలోని శ్రీ అమోఘ హోండా షో రూంలో దసరా, దీపావళి పండుగ సందర్భంగా లక్కీ డ్రా తీయడం తీశారు. లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి షో రూం యాజమాన్యం చేత మూడు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి పోరుమామిళ్ళకుచెందిన బి. ఫిలిప్‌కు, రెండవ బహుమతి తోకల పల్లెకు చెందిన ఆర్.రామయ్యకు, మూడవ బహుమతి నాయునిపల్లికి చెందిన ఎస్. దేవికి షో రూం యాజమాని రవీంద్ర రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో షో రూం మేనేజర్ యస్. సద్దాం వల్లి, ముత్తూట్ ఫైనాన్స్ ఎస్. రంతుల్లా, శ్రీ రామ్ ఫైనాన్స్ ఇ. మల్లికార్జున, ఎల్ అండ్ టి ఫైనాన్స్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తరహిత నగరంగా కడప

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడపను ఆదర్శ, చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నగరపాలక సంస్థలో ఐటిసి కంపెనీ వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం ద్వారా చెత్త సేకరణ చేయనున్నట్లు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు నగరంలో తడి, పొడి, హానికారక చెత్తను సేకరించేందుకు డ్వాక్రా సంఘాలకు చెందిన వంద మంది మహిళలను స్వచ్ఛ మిత్రలుగా నియమించామన్నారు. చెత్త ద్వారా సంపద సృష్టించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనల్లో భాగంగానే కడప నగరాన్ని ఐటిసి కంపెనీవారికి దత్తత ఇచ్చామని తెలిపారు. తడి చెత్తను ఎరువుగా మార్చి, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయనున్నట్లు చెప్పారు. వీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారన్నారు. దీనివల్ల పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, భూమిపై పేరుకుపోయిన చెత్తను తొలగించవచ్చన్నారు. ప్రజలందరూ తమ ఇం ట్లోని చెత్తను ఎక్కడపడితే అక్కడ, రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ వాహనాలలో అందించాలన్నారు. అనంతరం 28 మందికి రూ.19 లక్షల విలువచేసే సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీని యర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, టిడిపి నగర్ కమిటీ అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, అధికార ప్రతినిధి డాక్టర్ జిలాని బాష, వలసగాండ్ల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

శ్రావణ్‌రాజ్‌రెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్



బొకే అందజేస్తున్న ఎద్దుల శంకర్

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, వై.ఎస్.రాజారెడ్డి క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డప్ప గారి శ్రావణ్ రాజ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దేవుని కడప టిడిపి నాయకులు ఎద్దుల శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. టిడిపి నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవి, శ్రావణ్ రాజ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేషనల్ మేనేజ్‌మెంట్ మీట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలోని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ మేనేజ్‌మెంట్ మీట్ 'ఎక్సెల్సియర్-2025'లో రాణించిన విద్యార్థులను వైవీయూ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అభినందించారు. 'ఎక్సెల్సియర్-2025'లో ఫైనాన్స్ ఈవెంట్, హెచ్ఆర్ ఈవెంట్‌లలో 3వ బహుమతిని గెలుచుకున్నారు. ఫైనాన్స్ ఈవెంట్‌లో సుజిత, దివ్య, భాగ్య లక్ష్మి, హెచ్ఆర్ ఈవెంట్‌లో రమేష్, అల్లింబి, మహీర్ అలీ నిలిచారు. వారిని విసి ఆచార్య రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ప్రశంసించారు.

ప్రయివేట్ ట్రావెల్స్‌ను తనిఖీ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు ట్రావెల్స్‌ను తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ తెలిపారు. శనివారం ఆర్‌టిఒ కార్యాలయం పరిపాలన అధికారి దేవమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రయివేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలు విరుద్ధంగా ఇష్టానుసారంగా నడుస్తున్నా అధికారులు చర్యలు శూన్యమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, అందుకు కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదమే ఉదాహరణ అన్నారు. కడప జిల్లావి కూడా తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. బస్సులో ప్రమాద నివారణ సూచనలు ఒక్కటి ఉండవన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండదని, ఫైర్ గ్యాస్ ఉండవని, డోర్ పగులగొట్టడానికి సుత్తి పరికరాలు వంటివి కూడా లేవని తెలిపారు. ఇవన్నీ తప్పనిసరిగా ఉండాలని అధికారులు చెబుతున్న ఒక్క యాజమాన్యం పాటించడం లేదన్నారు. కేవలం తూతూ మాత్రంగా తనిఖీలు చర్యలు చేబడితే ఫలితం ఉండదన్నారు. జిల్లాలో రెగ్యులర్ ఆర్‌టిఒ అధికారి లేరని, ఇన్‌ఛార్జితో పరిపాలన సాగుతుందని, వెంటనే నియమిం చాలన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

రేపు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

ప్రజాశక్తి - కడప : కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 27న జిల్లా వ్యాప్తంగా అధిక వర్షపాతం కురిసే అవకాశం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసాలకు ఓర్చి జిల్లా జిల్లా కేంద్రానికి రావద్దని తెలిపారు. అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

ప్రజాశక్తి - కడప : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈనెల 26న సెలవు అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథాతథంగా పనిచేస్తాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను ఆదివారం చెల్లించవచ్చునని తెలిపారు.

నేడు నెలనెలా సీమ సాహిత్యం

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సిపి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్ర నెల నెలా సీమ సాహిత్యం కార్యక్రమం 148వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదస్సులో 'ఆంధ్ర వాల్మీకి మందర వ్యాఖ్య - విశిష్టత' అనే అంశంపై'డాక్టర్ పోలుదాసు నరసింహారావు ప్రసంగిస్తారని తెలిపారు. సాహితీవేత్తలు, భాషాభిమానులు హాజరుకావాలని పేర్కొన్నారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి


- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి

ప్రజాశక్తి - కడప అర్బన్

బ్రహ్మంగారిమఠంలోని ఎంపిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన రాధాకృష్ణ అనే ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సినటువంటి ఉపాధ్యాయుడే అసభ్యకరంగా ప్రవర్తించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రాధాకృష్ణ అనే ఉపాధ్యాయుడు మనవడు, మనమరాలు వయసు ఉండే ఐదవ తరగతి చదువుతున్న మైనర్ అమ్మాయిల పైన అసభ్యకరంగా ప్రవర్తించడం సమాజం తలదించుకునే పరిణామమని తెలిపారు. ఉపాధ్యాయునిపై గతంలో కూడా ఈ విధంగానే ప్రవర్తించడంపై విద్యార్థులు విద్యాశాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్లారని చెప్పారు. అయినా మార్పు రాలేదని పేర్కొన్నారు. ఈ మధ్యకాలం ఉపాధ్యాయుడు విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో వసతి గృహ వార్డెన్ దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి ఉపాధ్యాయుని పై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రిజర్వాయర్లకు జలకళ!

ప్రజాశక్తి - కడప



నిండుకుండలా ఉన్న గండికోట జలాశయం

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రధాన రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి. ఉమ్మడి వైఎస్ఆర కడప జిల్లాలోని మొత్తం 13 ప్రాజెక్టుల జలాశయాల్లో నీటి నిలువ సామర్థ్యం 82.255 టిఎంసిలు కాగా.. ప్రస్తుతం తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని రిజర్వాయర్లలో కలిపి ప్రస్తుతం 71.767 టిఎంసిల వరద నీరు నిల్వ ఉంది. జిల్లాలోని ప్రధాన జలాశయం గండికోట రిజర్వాయర్‌లో 26.8 టిఎంసి నీటి నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుత నీటి నిల్వ 26.2 ఉంది. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 17.7 టిఎంసిలు కాగా ప్రస్తుతం 15.2 టిఎంసిల నిల్వ ఉంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నీటి నిల్వ సామర్థ్యం 10.2 టిఎంసిలు కాగా ప్రస్తుతం 9.0 టిఎంసిల నీరు ఉంది. మైలవరం రిజర్వాయర్లో 6.5 టిఎంసిల నీటి సామర్థ్యం నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుతం 5.5 టిఎంసిల నీరు నిల్వ ఉంది. పైడిపాలెం రిజర్వాయర్ నీటి సామర్థ్యం 6 టిఎంసిలు కాగా ప్రస్తుతం 5.1 టిఎంసిల నిల్వ ఉంది. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఈ నీటి నిల్వలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నందున ముఖ్యమంత్రి సూచనల మేరకు భవిష్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా జలాశయాల పరిధిలోని చెరువులను నింపే పనిలో ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధి కారులు నిమగ్నమయ్యారు. అన్ని రిజర్వా యర్లలో నీటిమట్టం దాదాపు 80 పూర్తిగా ఉన్నా అధికంగా వరద నీరు వచ్చి చేరినా.. దిగువ ప్రాంతాలకు నదులు, కాల్వల ద్వారా విడుదల చేసే నియంత్రణ ప్రక్రియలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారు. రిజర్వాయర్ల ద్వారా దిగువకు వదిలే వరద నీటితో ఆయకట్టు ప్రాంత ప్రజలకు కానీ, పంట పొలాలకు కానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు చర్యలసీసుకుంటున్నారు.

వర్షార్పణం!

ప్రజాదృష్టి

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ధాటికి కడప, అన్నమయ్య జిల్లాల రైతాంగం అతలాకుతలమైంది. ఐదు రోజులుగా కురిసిన వర్షాల ధాటికి ఆయా జిల్లాల పరిధిలో 7,145 ఎకరాల్లో సాగు చేసిన వరి, వేరుశనగ, జొన్న, కంది, మినుము, పత్తి పంటలు వర్షార్పణమయ్యాయి. జిల్లాలో అసమతుల్య వాతావరణ పరిస్థితి తలెత్తినప్పుడల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్న సంగతి తెలిసిందే. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను గాలికి వదిలేసి అస్త్రసన్యాసం చేయడం పాలకులకు పరిపాటిగా మారింది. డబ్ల్యూటిఒ వంటి అంతర్జాతీయ వాణిజ్య సంస్థల మాటున దాక్కుని అమెరికా తరహాలో రైతులకు సబ్సిడీలు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల నుంచి వచ్చిపడుతున్న చవకైన సరుకుల కారణంగా జిల్లా రైతులు ఆత్మహత్యల పావుతున్న దుస్థితి దాపురించింది. ఇంతటితో ఆగకుండా జిల్లా రైతులకు చెందిన 18 వేల ఎకరాల నుంచి 40 వేల ఎకరాలను అభివృద్ధి పేరుతో పునరుత్పాదక ఇంధన వనరుల పేరుతో సోలార్ తదితర కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయడం ఏమిటో ఏలికలే సమాధానం చెప్పాలి. ఒకవైపు అతివృష్టి, అనావృష్టి రూపంలో మేఘుడు, మరోవైపు మతతత్వ కార్పొరేట్లు నిరంకుశత్వం అభివృద్ధి పేరుతో కూడబలుక్కుని బక్కచిక్కిన బడుగు రైతును పీక్కుతినడం చూపరులను నిర్ఘాంతపరుస్తోంది. జిల్లా అధికార యంత్రాంగం రైతులకు సబ్సిడీలు, పరిహారం చెల్లింపులకు దశాబ్దాల తరబడి దాగుడుమూతలు ఆడుతున్న వైచిత్యం కనిపిస్తోంది. రెవెన్యూ తప్పిదాల కారణంగా సన్న, చిన్నకారు రైతులకు సంక్షేమ పథకాలు సైతం అందని దుస్థితి నెలకొంది. కడప జిల్లాలోని పోరుమామిళ్ల, కలసపాడు మండలాలకు చెందిన రైతుల పేరుతో పదుల సంఖ్యలో ఎకరాలు ఆన్‌లైన్‌లో చూపిన కారణంగా సామాజిక పింఛను పథకం నుంచి దూరం చేస్తున్న ఘటనలు కొల్లలు. రెవెన్యూ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలో జిల్లా సర్వోన్నతాధికారి సెలవివ్వాలి మరి. అర్హుడై ఉండి సంక్షేమానికి నోచుకోని ఎందరో అర్హులకు ఎలా న్యాయం చేయాలో ఆలోచించాలి. కడప జిల్లాలో పాఠశాలల క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు. స్పోర్ట్స్ యంత్రాంగం స్కూల్‌గేమ్స్ పట్ల అవగాహన కల్పించాలి. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు పోటీలకు హాజరు కావడానికి అవకాశం ఉంది. ఫలితంగా మెరికలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అటువంటి మెరికలను సానబెడితే దేశానికి ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులు లభించే అవకాశాలు ఉన్నాయనే సంగతిని గ్రహించాలి. అమెరికా, చైనా, ఆస్ట్రేలియా దేశాల తరహాలో మెరుగైన క్రీడా పద్ధతులను పాటించాలి. పారదర్శక విధానాల ద్వారా యువత మానసికంగా, శారీరకంగా బలీయంగా తయారు కాగలదని గ్రహించాలి. ప్రస్తుత సంక్షుభిత ప్రపంచంలో క్రీడల ద్వారా సుహృద్భావ వాతావరణం నెలకొనే అవకాశం ఉంది.

- ప్రజాశక్త - కడప ప్రతినిధి



ఎంపీకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, నాయకులు

గ్రామ, వార్డు స్థాయిల్లో బలంగా ఉండాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

గ్రామ, వార్డు స్థాయిల్లో వైసిపి బలంగా ఉండాలని, అందుకు తగ్గ నియామకాలు చేపట్టామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సాయిశివాని కల్యాణ మండపంలో శనివారం ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి అధ్యక్షతన పట్టణ, గ్రామ, మున్సిపల్ వార్డుల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విభాగాల్లోనూ కార్యకర్తలతో నాయకులు చురుకుగా ఉండాలన్నారు. నాయకుల స్పందన ఉంటేనే కార్యకర్తలు బలంగా తయారవుతారన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంబాయి హృషీకేశవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



కోటి సంతకాలపై ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

కోటి సంతకాల సేకరణలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి - వేముల

చాగలేరు గ్రామ పంచాయతీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వైసిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, మాజీ పొల్యూషన్ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, నాయకులు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడే ఉద్యమంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని వైద్య విద్యారంగాన్ని ప్రయివేట్ వ్యక్తుల హస్తగతం చేయాలని ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రారెడ్డి, సర్పంచ్ అర్జున, ఎంపీటీసీ వెంకటస్వామి, చెల్లుబోయిన రెడ్డయ్య యాదవ్, చల్లా వెంకట నారాయణ, చందా మల్‌రెడ్డి, సుభాన్, సుదర్శన, విద్యాసాగర్ రెడ్డి, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ : ఎడి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రబీ సీజన్‌లో రాయితీతో బుడ్డ శనగ విత్తనాల పంపిణీకి ఆదివారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ముద్దనూరు వ్యవసాయ శాఖ ఎడి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సింహాద్రిపురం మండలానికి 2,700 క్వింటాళ్లు, కొండాపురానికి 1,350, ముద్దనూరు 740, తొండూరు మండలానికి 1,200 క్వింటాళ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాయితీ విత్తనాలకు సంబంధించి ఆదివారం నుంచి మంగళవారం సాయంత్రం వరకు ఆయా మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఒక కిలో రాయితీపోనూ రూ.58.50గా నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వల్లూరు : 2025 రబీ సీజన్‌కు సంబంధించి మండలనికి 1,800 క్వింటాళ్ల బుడ్డశనగలు మంజూరైనట్లు ఎఒ కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

ముద్దనూరు: రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీ శనగ విత్తనాలు పొందేందుకు రైతులు ఆదివారం నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. 25 శాతం రాయితీతో శనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

వేంపల్లె : రబీలో శనగ సాగుకు రాయితీ శనగ విత్తనాలు పొందేందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ రెడ్డి వాణి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం నుండి మూడు రోజుల పాటు వేంపల్లె-8 రైతు సేవా కేంద్రంలో వేంపల్లెకు చెందిన రైతులు అందరూ శనగల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పొలాన్ని బట్టి శనగలు ఇస్తామన్నారు.

క్రైం కార్నర్



బ్యాటరీల దొంగను అరెస్టు చూపుతున్న సిఐ విశ్వనాథరెడ్డి

లారీ బ్యాటరీల దొంగ అరెస్టు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నిలిపి ఉన్న లారీల బ్యాటరీలను దొంగతనం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్లో శనివారం సిఐ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో నిలిపి ఉన్న తన లారీ నుంచి రెండు బ్యాటరీలు దొంగతనం చేసినట్లు చిలంకూరు గ్రామానికి చెందిన ఫక్రుబాషా ఫిర్యాదు చేశాడని తెలిపారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, దువ్వూరు, పెద్దముడియం, ముద్దనూరు, ఎర్రగుంట్ల ప్రాంతాల్లో బ్యాటరీల దొంగతనాలు చేసేవారని తెలిపారు. ఈ క్రమంలో పోట్లదుర్తి గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో బ్యాటరీల దొంగతనానికి పాల్పడిన బుక్కే రవీంద్ర నాయక్‌ను అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి రూ.60వేలు విలువగల నాలుగు బ్యాటరీలను, రూ.3 లక్షలు విలు వగల స్విఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలి పారు. అతని తోపాటు మరో ఇద్దరు కలిసి దొంగతనాలకు పాల్ప డినట్లు చెప్పాడని తెలిపారు. వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తా మన్నారు. దొంగతనాలు చేసిన బ్యాటరీలను ఇతర ప్రాంతాల్లో అమ్మేవారని సిఐ తెలిపారు. అవి కూడా రికవరీ చేస్తా మన్నారు. లారీలు ఉన్నవారు ఆపే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉన్నచోట, లేదా ఎవరైనా కాపలా ఉన్నచోట వాహనాలు ఆపుకోవాలని సిఐ సూ చించారు. కాపలా బాధ్యతలు అప్పగించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా నిర్వహిస్తుంటే తమ దృష్టికి తేవా లన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగ మురళి, పోలీసులు పాల్గొన్నారు.

చట్టాలు, రహదారి భద్రతపై అవగాహన ఉండాలి : జడ్జి



మాట్లాడుతున్న జడ్జి ఖాజామొద్దీన్

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు పట్టణంలోని విఆర్ జూనియర్ కళాశాలలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి ఖాజామొద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రహదారి భద్రతా నియ మాలు తప్పక తెలుసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండే వరకు వాహనాలను నడప కూడదన్నారు. అనంతరం లైసెన్స్ పొంది నడపాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నతంగా రాణించాలన్నారు. తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఆయన విద్యా ర్థులకు సూచించారు. తహశీల్దార్ రాజసింహ నరేంద్ర మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అవగాహన లేకపోవడం వల్లనే చాలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎంవిఐ శేఖర్ రావ్, సిఐ రమణారెడ్డి మాట్లా డుతూ రోడ్డుపైకి రాగానే నిబంధనలు పాటించాలన్నారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటరాముడు, ప్రిన్సిపల్ తిరుమలేష్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు శివ ప్రసాద్, గుర్రప్ప, నాగిరెడ్డి, జేకే చారి, జయరాం, బాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి భార్గవి

జమ్మలమడుగు : మోటర్ వెహికల్ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భార్గవి సూచించారు. స్థానిక ఎస్సీ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలని కోరారు. హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. 18ఏళ్లు నిండినవారు మాత్రమే వాహనం నడిపేందుకు అర్హులన్నారు. మైనర్లు వాహనం నడిపితే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టిఓ రవీంద్ర నాయక్, ప్రిన్సిపల్ కృష్ణ మోహన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది మురళీధర్‌రెడ్డి, సూర్య పెద్దిరాజు, బి.వెంకటసుబ్బారావు, నాగార్జునరెడ్డి, జూనియర్ లాయర్లు స్రవంతి, సంధ్య, ఎన్‌సీసీ రాజు పాల్గొన్నారు.

పరిశోధనలతో దేశ, విదేశాల్లో ఖ్యాతి

యుఎస్ఎ జర్నల్ ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా నియామకం సంతోషకరం : డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి



ఎమ్మెల్యే మాధవి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

తన పరిశోధనలతో దేశ, విదేశాల్లో ఖ్యాతినార్జిస్తూ పుట్టిన గడ్డకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జర్నల్‌కు ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా నియామకం పొందడం చాలా సంతోషంగా ఉందని ఆర్ట్స్ కళాశాల ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రజాశక్తితో మాట్లాడుతూ పుస్తకాలు చేతబట్టి పాఠాలు వల్లెవేసిన తాను ఇప్పుడు అవే పుస్తకాలు పట్టుకుని విద్యార్థులకు బోధించడం ఆనందంగా ఉందని చెప్పారు. పరిశోధన ఫలాలు భవిష్యత్ తరాలకు అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న తాను భౌతిక శాస్త్రవేత్తగా పలు అవార్డులు, ప్రతిష్టాత్మక సంస్థల్లో సభ్యత్వం దక్కుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆరు పరిశోధన ప్రాజెక్టుల ఆధారంగా యుఎస్ఎ జర్నల్‌కు ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా తాను నియామకం పొందానని చెప్పారు. ఇప్పటికే తాను ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ యుకె స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు (2008), బెస్ట్ సైంటిస్ట్ , నేషనల్ ఫ్యాకల్టీ (2024) అవార్డులు పొందానని పేర్కొన్నారు. తాను సాధారణ మధ్యతరగి కుటుంబం నుంచి వచ్చానని, తల్లిదండ్రులు బుసిరెడ్డి మల్లారెడ్డి, మల్లమ్మల కుమారుడైన తాను ప్రాథమిక విద్య బయనపల్లె ఎస్.వి. హైస్కూల్‌లో పూర్తి చేశానని చెప్పారు. తమ స్వగ్రామం చింతకొమ్మదిన్నె మండలం గూడావాండ్లపల్లె అని చెప్పారు. పంద్రా కోటేశ్వరమ్మ జూనియర్ కళాశాలలో ఇంటర్, ఎస్.వి. డిగ్రీ కళాశాలలో డిగ్రీ, ఎస్.వి. యూనివర్శిటీలో పీజీ, పిహెచ్‌డి చది వానని పేర్కొన్నారు. తాను చదివిన ఎస్.వి. డిగ్రీకళాశాలలోనే అధ్యాపకుడిగా ప్రస్తానం ప్రారంభించానని, ప్రస్తుతం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యులుగా పనిచేస్తున్నానని వివరించారు. 2010లో విదేశాల్లో పరిశోధనలు ప్రారంభించిన తాను ఇప్పటి వరకు సౌత్ కొరియా, హాంకాంగ్, స్వీడన్, ఫిన్‌లాండ్, సౌత్‌ఆఫ్రికా దేశాల్లో పరిశోధనలు చేశానని పేర్కొన్నారు. పరిశోధన రంగాల్లో తనదైన శైలిలో దూసుకెళ్తున్నానని చెప్పారు. ఇప్పటికే రెండు యుకె పేటెంట్లు ఉన్నాయని, 75 అంత ర్జాతీయ జర్నల్స్‌లో తన పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయని వివ రించారు. 8 మంది విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరించి పిహెచ్‌డి పట్టాలు అందించామని చెప్పారు. ఇప్పటి వరకు 101 జర్నల్స్, 3 పుస్తకాలు, రూ. కోట్లు విలువ చేసే 6 ప్రాజెక్టులు పూర్తి చేశానని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన వ్యాసాలు, సెమినార్లలో ఉపన్యసించానని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు.





విద్యార్థులతో సుధాకర్‌రెడ్డి

వర్షాలతో పసుపు రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు



రైతులకు సూచనలిస్తున్న ఉద్యానశాఖాధికారి రామక్రిష్ణ

వరుస వర్షాలతో పసుపు రైతులు అప్రమత్తంగా ఉండాలని మైదుకూరు ఉద్యానశాఖ అధికారి రామక్రిష్ణ సూచించారు. శనివారం ఆయన పసుపు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ మైదుకూరులో 1,269 ఎకరాలు, దువ్వూరులో 807 ఎకరాలు, ఖాజీపేటలో 630 ఎకరాలు, చాపాడులో 425 ఎకరాలు పసుపు పంట సాగు చేశారన్నారు. పసుపు పంటలో వర్షా కాలంలో జాగ్రత్తలను తీసుకోవాలని, లేనిపక్షంలో తెగుళ్లు సోకే అవకాశం ఉందన్నారు. ఆయా తెగుళ్ల నివారణకు ఆయన పలు సూచనలు చేశారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే శాస్త్రవేత్తలను పిలిపంచి పసుపు పరిరక్షణ చేపడతామన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపురం రాముని గుడి సమీపంలో వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తక్కువ ధరకే ప్యూరిఫైడ్ నీళ్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కులశేఖర్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా పండ్ల మొక్కలు సరఫరా

ప్రజాశక్తి - లింగాల

ఐదు ఎకరాలలోపు ఉన్న సన్నకారు రైతులు పండ్ల తోటలు సాగు చేసేందుకు కావాల్సిన మొక్కలను ఉచితంగా అందజేస్తామని డ్వామా ఎపిఒ గంగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండ్ల తోటలు సాగు చేసినప్పటి నుంచి మూడేళ్ల వరకు ఆ పంట సాగుకయ్యే ఖర్చు నంత ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసు కోవాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ చట్టంలో జాబు కార్డు కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సచివాలయానికి ప్రింటింగ్ పేపర్లు అందజేత

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయ గ్రామ సచివాలయంలో ప్రింటింగ్ పేపర్లు లేవని అధికారులు చెప్పడం దారుణమని జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. శనివారం ఇడుపులపాయి గ్రామ సచివాలయానికి చలపతి ప్రింటింగ్ పేపర్లను సచివాలయ సిబ్బందికి అందజేశారు. 10 రోజు లుగా ప్రింటింగ్ పేప ర్లులేని కారణంగా ప్రజలకు ఆయా పథకాల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ప్రజల సమస్యలు తీర్చే గ్రామ సచి వాల యాల్లో పేపర్లులేవని చెప్పడం అధికారులకు సిగ్గుగా కనిపించడం లేదా అని పేర్కొన్నారు. తన సొంత డబ్బులు వెచ్చించి ప్రింటింగ్ పేపర్లను గ్రామ సచివాలయానికి అందజేసినట్లు చలపతి తెలిపారు. సచివాలయంలో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలును ఇడుపులపాయ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సమకూర్చాలని కోరారు. మండలస్థాయి అధికారులు కార్యాలయానికే పరిమితం కాకుండా ఆయా గ్రామ సచివాలయాలను సందర్శించాలన్నారు. సమస్యలపై ఆరా తీయాలని ఆయన సూచించారు.



ప్రింటింగ్ పేపర్లు అందజేస్తున్న జనసేన నేత పోతిరెడ్డి చలపతి



ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో వాలంటీర్లు

పరిసరాల శుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - చక్రాయపేట

పరిసరాల శుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ గోవర్ధన్ తెలిపారు. శనివారం మండలంలోని మారెళ్ళమడక పంచాయతీ కొండవాండ్లపల్లి గ్రామంలో ట్రిపుల్ఐటి విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 27 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో సోషియా ఎకనామిక్ సర్వే, హెల్త్ అండ్ హైజిన్, ఉమెన్ ఎంపవర్, పరిసరాల శుభ్రత, లిటరసీ, మొక్కలు నాటడం, ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ తదితర అంశాలపై ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం టీంల ద్వారా నిర్వహించనున్నట్లు గోవర్ధన్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయంలో పిచ్చి మొక్కలు తీయడం, గ్రామంలో ఇంటింటా వెళ్లి పరిసరాల శుభ్రత అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ దీప్తి, వాలంటీర్లు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక నెహ్రూరోడ్డులోని శ్రీవేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి సూచించారు. గ్రామంలోని ప్లాస్టిక్, హానికర వ్యర్థాలను సేకరించి, వాటిని క్లీనింగ్ విభాగానికి అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మిరెడ్డి విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రెసిడెంటు జి.సుదర్శనరెడ్డి మాట్లాడుతూ భాగ్యనగర్ కాలనీ శుభ్రం చేయడంలో విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.నాగరాజ, ఎస్‌పి యాసిస్, గురుప్రసాద్ పాల్గొన్నారు.

నిధుల్లేక ప్రయివేట్ పరం అనడం శోచనీయం

ప్రజాశక్తి - వేంపల్లె

నిధులు లేనందువల్ల పులివెందులతో సహా 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేట్ పరం చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం శోచనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పింది కేవలం సాకు మాత్రమే అన్నారు. ఏదో సామెతలా కూటమి నాయకుల సాకులు ఉన్నాయని విమర్శించారు. కేవలం రూ.6వేల కోట్లతో పులివెందులతో సహా10 ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలను, మౌలిక సదుపాయాలను పూర్తి చేయవచ్చు అన్నారు. రాష్ట్రంలోని 10 ప్రభుత్వ వైద్య కళాశాలకు ఆర్థిక సహాయం చేస్తానని నాబార్డు ఒప్పందం కూడా చేసుకున్నట్లు చెప్పారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి కూటమి అధికారంలోకి వచ్చేనాటికే రూ.500 కోట్లకుగానూ రూ.420 కోట్ల ఖర్చు చేశారన్నారు. ఢిల్లీలోని నేషనల్ మెడికల్ కమిషన్ వారు పులివెందులకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతనే 2024-25 విద్యా సంవత్సరానికి 50 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేశారని తెలిపారు. ఏవో సాకులు చెప్పి ఆ 50 ఎంబిబిఎస్ సీట్లు వద్దని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్‌కు లేఖ రాసిందన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మట్టిమిద్దె

ప్రజాశక్తి - వేంపల్లె



మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శనివారం మట్టిమిద్దె కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. వేంపల్లె 12వ వార్డులోని జెండా మాను వీధిలో మాబు ఖాతున్ అనే మహిళ మట్టిమిద్దెలో ఉంటోంది. ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో మిద్దె బాగా నానింది. ఇంట్లో ఉన్న వస్తున్నలు ధ్వంసమయ్యాయని బాధితురాలు మాబు ఖాతున్ వాపోయారు. దాదాపు రూ.50 వేలు నష్టం జరిగింది. ప్రభుత్వం ఇంటిని మంజూరు చేసి ఆర్థికంగా నష్ట పరిహారం ఇవ్వాలని, ఆ మేరకు అధికారులు తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప

E.P. No. 46/2024
in O.S.No. 340/2016

Brahmadevuni Raja Reddy, S/o. Narayana Reddy, Kapu, aged 64 Years, Business, residing at D.No. 77/167, S.B.I. Colony, Kadapa City. **...Petitioner/D.Hr.**

Vs

Adavi Pavan Kumar, S/o. Adavi Krishna, Hindu, aged about 38 Years, Business, resident of D.No. 1/175, Chemmumiahpeta, Kadapa City, Kadapa District. **...Respondent/J.Dr.**

NOTICE TO RESPONDENT/J. DR. UNDER ORDER XXI, RULE 22 CPC

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై కేసు మీ హాజరు కొరకు 17.11.2025వ తేదీన ఉదయం గం. 10.30ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//
కె. విజయ్ క్రిష్ణ.,B.A., LL.B.,
D.Hr. తరపు న్యాయవాది,
సెల్: 9959887870.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JDUGE COURT:PRODDATUR
O.S.No. 383/2023

S.M.Iliyas, S/o Shaik Khadar Hussian, D.No.22/437-B, Gandhi Road, Proddatur Town, Kadapa District. **...Plaintiff**

Vs

Bachu Hari Babu Reddy, S/o B.Nageswara Reddy, D.No.1/43, Chowtapalli Village, Proddatur Mandal, Kadapa District. **...Defendant**

పత్రికా ప్రకటన

ఈ నెంబరు దావాను వాది, ప్రతివాది అయిన మీ పైన ప్రామిసరి నోట్ మొత్తం రికవరి కొరకు రాజశ్రీ పై కోర్టు నందు దాఖలు చేసినారు. అట్టి దావా యందు మీరు రాజశ్రీ కోర్టు వారి సమన్లు తీసుకొకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా తేది 29.10.2025వ తేదీన పై కోర్టు యందు వాయిదా వున్నది. కావున పై కోర్టు నందు ఉదయం 10.30 గం॥ మీరు హాజరై పైన తెలిపిన కోర్టు నందు హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు కాని మీ వకీలు ద్వారా కాని తెలుపుకొనవచ్చును. లేనంతట మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా తేది: 29.10.2025

//By Order of the Court//
G.RAJESH REDDY, B.A.,LL.B.,
Advocate, PRODDATUR

IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL JUNIOUR CIVIL JUDGE: KADAPA
E.P.No.1/2025
O.S.No. 125/2024

1) Yerragundu Chandra Obul Reddy S/o Obul Reddy, Hindu, Residing at Mammusiddipalli Village, Pendlimari Mandal, Kadapa Dist.,
2) Nimmakayala Subba Reddy, S/o Rami Reddy, Hindu, Aged about 42 years, Residing at Aadhinimmayapalli Village, Vallur Mandal, Kadapa Dist. **...Petitioners/DHrs**

Vs

MANDAPATI SARASWATHI DEVI, W/o M. Venkata Ramanaiah, C/o Swarna Latha Hindu, Residing at D.No. 43/114-3, Prakash Nagar, Kadapa city and Dist. **...Respondent/JDr.**

నోటీసు

పై పిటిషన్‌లో పిటిషనర్లు E.P. షెడ్యూల్ ధాఖల ఆస్తి పై రెస్పాండెంట్‌ను విక్రయ దస్తావేజును పిటిషనర్ల పేరున రిజిస్టర్ చేయమని, పిటిషనర్లు ప్రతివాదిపై ప్రస్తుత E.P. ను దాఖలు చేశారు. సదరు E.P. లో రెస్పాండెంట్ అయిన మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 30/10/2025వ తేది న ఉదయం 10:30 గంటలకు, పై తేలిపిన కోర్ట్ నందు, మీరు గాని, మీ తరుపున వకీలు గాని హాజారు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనంతట పరోక్షముగా, తీర్మనించబడును.

//By Order of the Court//
V. RAMA MOHAN
K. RAMA MOHAN,
B. AKBAR ALI KHAN
KISHAN MANDIRAJU
Advocates, KADAPA.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL ADDITIONAL SENIOR CIVIL JUDGE :: KADAPA
I.P.No. 48 of 2025

Sake Rama Krishna, S/o Late Sake Subbarayudu, Hindu, aged 44 years, Cultivation, residing at D.No.3/89B, Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District, (Aadhar Card No.4227 6111 6400), Cell: 9398368291. **...Petitioner/Debtor**

Vs

1) PochamreddyThimmaReddy,S/o.P.PeddaLakshmi Reddy, Hindu, aged about 52 years, Resident of AgraharamVillage, Simhadripuram Mandal, Kadapa District.Cell:9666490529.
2) Chittala Sudhakar Reddy, S/o C.PeddaKondaReddy, Hindu, aged about 50years, Resident of Kasunur Village, Simahdripuram Mandal, Kadapa District. Cell: 9550358364.
3) Seethammagari RamachandraReddy, S/o RamalingaReddy, Hindu, aged about 55years, Resident of Kasunur Village, Simahdripuram Mandal, Kadapa District. Cell: 9885974372.
4) Soddala VeeraSekharReddy, S/o S.Bala Gangi Reddy, Hindu, aged about 45years, Resident of AgraharamVillage, Simhadripuram Mandal, Kadapa District, Cell:6305412301.
5) Ankireddy Chinna Ramesh Reddy, S/o. A.Chinna Gangi Reddy, Hindu, aged about 49 years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell:8688796090.
6) Juturu Dwarakanadha Reddy, S/o Suryanarayana Reddy, Hindu, aged about 42years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell:8639455662.
7) Vangala Avinash Reddy, S/o V.Raghunadha Reddy, Hindu, aged about 45years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, KadapaDistrict. Cell:8985040749.
8) Pochamreddy Lakshmi Narayana Reddy, S/o SadaSivaReddy, Hindu, aged about 43years, Resident of AgraharamVillage, Sirnhadripuram Mandal, Kadapa District. Cell:9908140643.
9) Komma Narendranath Reddy, S/o K. BaliReddy, Hindu, aged about 50 years, .Residentof Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell: 9866359060.
10) Komma Narasimha Reddy, S/o K.JayaRamiReddy, Hindu, aged about 52years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell:9704204266.
11) Chittepu Jagan Reddy, S/o C.Prabhakar Reddy, Hindu, aged about 48 years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell: 733731205
12) Mangali Narayana, S/o Narayana, Hindu, aged about 55years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell: 6301318183.
13) Ankireddy Ramanjula Reddy, S/o A.PeddaGangiReddy, Hindu, aged about 50years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell:8374934861.
14) Komma Rama Ranga Reddy, S/o K.Balachandra Reddy, Hindu, aged about 53 years, Resident of Agraharam Village, Simhadripuram Mandal, Kadapa District. Cell:8074961714.
15) Komma Ranjith Kumar Reddy, S/o K.Eswara Reddy, Hindu, aged 50years, Resident of Y.Kothapalli Village, Simahdripuram Mandal, Kadapa District.

...Respondents/Creditors

GENERAL NOTICE

పై తెలిపిన పిటిషనర్/ డెబిటార్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచు రాజశ్రీ ప్రిన్సిపల్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐ.పి.నెంబర్ 48/2025 పై తెలిపిన రెస్పాండెంట్ క్రెడిటార్స్‌పైన దాఖలు చేసినాడు. సదరు కేసు 10.11.2025వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు హాజరై ఎవరైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
P. NAGABHUSHANAM,
Advocate, KADAPA. Cell: 9618788295.